| **Headline:** NSE, Andhra Pradesh govt sign MoU to fuel growth of MSMEs | |
|---|---|
| **Source:** Eenadu | **Date:** 28 June 2017 |

# ఎంఎస్ఎమ్ఈల నిధుల సమీకరణకు తోడ్పాటు

## ఎన్ఎస్ఈతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం

**ముంబయి:** ఆంధ్రప్రదేశ్‌లోని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల (ఎంఎస్ఎమ్ఈ)కు నిధుల సమీకరణ విషయంలో తోడ్పాటును అందించే నిమిత్తం నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ (ఎన్ఎస్ఈ)తో ఏపీ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఒప్పందంలో భాగంగా ఎక్స్ఛేంజీలోని ఎస్ఎమ్ఈ ప్లాట్‌ఫాంపై నమోదయ్యేందుకు ఎంఎస్ఎంఈలకు ప్రభుత్వం చేయూతనివ్వనుంది. ఈ సంస్థలో పెట్టుబడులు పెట్టేందుకు మదుపర్లను ప్రోత్సహించడంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఓ నిధిని కూడా ఏర్పాటు చేస్తుందని ఎన్ఎస్ఈ ఒక ప్రకటనలో తెలిపింది. అంతర్జాతీయ ఎంఎస్ఎమ్ఈ దినోత్సవం సందర్భంగా విజయవాడలో జరిగిన కార్యక్రమంలో ఆ రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఎగుమతుల ప్రోత్సాహక కమిషనర్ సిద్దార్థ జైన్, ఎన్ఎస్ఈ ముఖ్య వ్యాపార అభివృద్ధి అధికారి రవి వారణాసి ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు.